

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000


September 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 15 | పేజీలు : 4


## ఏయూకు ప్రతిష్టాత్మక ఐపిఆర్ చెయిర్ మంజూరు

**ఎంపి వి.విజయసాయి రెడ్డి చొరవతో ఏయూకు అవకాశం**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మకమైన మేధోహక్కుల పరిరక్షణ చెయిర్(ఐపిఆర్ చెయిర్) మంజూరయినట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, అతర్జాతీయ వాణిజ్య (డిపిఐఐటి) మంత్రిత్వ శాఖ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను ఏయూకు పంపింది. ఏడేళ్ల కాల పరిమితితో ఇది ఏయూలో ఏర్పాటు అవుతోంది. ఇప్పటి వరకు ఐపిఆర్ చెయిర్‌ను జాతీయ సాంకేతిక విద్యా సంస్థలు(ఐఐటి), ఐఐఎంలు కలిగి ఉన్నాయి. రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ కేంద్రం ఏయూకు మంజూరైంది. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వ శాఖ హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ అండ్ అకడమియా(ఎస్‌పిఆర్ఐహెచ్‌ఎ) పథకంలో భాగంగా ఏయూకు ఐపిఆర్ చెయిర్‌ను మంజూరు చేసింది. దీనికి అవసరమైన నిధులను సైతం కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖ అందిస్తుంది. ఈ కేంద్రంలో ఒక ఆచార్యునితో పాటు ఇద్దరు రీసెర్చ్ అసిస్టెంట్లు, ఒక రీసెర్చ్ స్కాలర్‌ను నియమించుకునే అవకాశం కలుగుతుంది. మేధోహక్కుల పరిరక్షణ, ఆవిష్కరణలు, పేటెంట్‌లు పొందడం వంటి అంశాలపై ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఐపిఆర్ చెయిర్ మంజూరు కావడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఎంపీ వి.విజయ సాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక కేంద్రాలను ఏయూలో ఏర్పాటు చేయడానికి కృషిచేస్తామన్నారు. జాతీయ స్థాయిలో నిపుణులతో కూడిన ముగ్గురు సభ్యుల బృదం త్వరలో ఐపిఆర్ చెయిర్‌కు సంబంధించిన నియామకాలు జరుపుతుందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఏయూవెబ్‌సైట్‌లో పొందు పరచడం జరుగుతోందన్నారు.

## రిజిస్ట్రార్ నియామకానికి మరో పదిరోజులు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ సోమ వారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ నియామకానికి మరో పదిరోజుల వరకు సమయం పట్టనుంది. పాలకమండలి సభ్యుల ఆమోదంతో రిజిస్ట్రార్ను నియమించాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి భావిస్తున్నారు. విశ్వవిద్యాలయంలో వీసీ తరువాత అత్యంత 'ప్రాధాన్యం ఉన్న పదవి కావడంతో పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందినవారు కావడంతో రిజిస్ట్రార్ పోస్టును మళ్లీ బీసీ సామాజికవర్గానికే కేటాయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఒత్తిళ్లను తట్టుకుని సమర్థంగా నిర్వహించగల వారి కోసం కసరత్తు చేస్తున్నారు. వీసీ ఇంజినీరింగ్ కళాశాల నుంచి, రెక్టార్ సైన్స్ కళాశాల విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేప థ్యంలో రిజిస్ట్రార్ పోస్టుకు వర్సిటీ ఆర్ట్స్ కళాశాల, ఫార్మా కళాశాలల పరిధిలోని ఆచార్యులకు అవకాశం ఇస్తే బాగుంటుందన్న ఆలోచన కూడా చేస్తున్నట్లు సమా చారం. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ సోమవారం పదవీ విరణ చేసిన నేపథ్యంలో రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన కొన్ని బాధ్యతలను పీజీ పరీక్షల విభాగం డీన్ రవీంద్రబాబుకు అప్పగించారు. రానున్న పదిరోజుల్లో జరిగే పరిణామాల ఆధారంగా నిర్ణయాల్లో మార్పుచేర్పులు ఉండే అవకాశాలు కూడా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సామాజిక మార్పుకు జాషువా రచనలు ఉపయుక్తం

**వర్సిటీలో జాషువా 125వ జయంతి నిర్వహణ**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** సామాజిక మార్పుకు గుర్రం జాషువా రచనలు ఎంతో ఉపయుక్తంగా నిలచాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వర్సిటీ పరిపాలనా భవనం లో సోమవారం ఉదయం నిర్వహించిన జాషువా జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మహనీయులు చేసిన త్యాగాలు, కృషిని స్మరించుకోవాలన్నారు. విద్యను అందుకోవడం ద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావడం సాధ్యపడుతుందన్నారు. దీనిని బలంగా విశ్వసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీజురీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రయాణం సంక్లిష్టమైనదైనా, లక్ష్యం దిశగా పనిచేసిన విధానం గుర్రం జాషువా నుంచి నేర్చుకోవాలన్నారు. సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవడం ఎంతో అవసరమన్నారు. మన నడవడిక, వ్యక్తిత్వం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ద వేడుకలకు చేరువవుతున్న ఏయూ ప్రగతికి ప్రతీ వ్యక్తి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఏయూ ఎస్సీ,ఎస్టీ బోధన ఉద్యోగుల సంక్షేమ సంఘం అద్యక్షులు ఆచార్య పి.అర్జున్ మాట్లాడుతూ అసమానతలు రూపుమాపడానికి, సామాజిక మార్పుకు జాషువా రచనలు ఉపయుక్తంగా నిలచాయన్నారు. ఆచార్య టి.వెంకట క్రిష్ణ మాట్లాడుతూ నిమ్న వర్గాల జీవితాలను, జీవనాన్ని ప్రతిబింబిస్తూ జాషువా చేసిన రచనలు నిరుపమాన మన్నారు. ఆయనకు ఏయూ కళాప్రపూర్ణను అందించిందని గుర్తుచేసారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, డాక్టర్ ప్రసాద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి ఆన్లైన్ తరగతులు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈనెల 21 వ తేదీ నుంచి ఆన్లైన్ తరగతులను ప్రారంభించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ తరగతుల నిర్వహణపై అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్సిటీ పరంగా దీనికి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. నెలాఖరు నుంచి పరీక్షలు నిర్వహించాలని దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని పరీక్షలు విభాగం అధికారులకు తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు హజరు కావడానికి సిద్ధం కావాలని సూచించారు. కళాశాలల వారీగా పరీక్షల నిర్వహణకు అనువైన తేదీలు సూచించాలని ప్రిన్సిపాల్స్కు తెలియజేసారు. ప్రిన్సిపాల్స్, తక్షణం విభాగాధిపతులు, హాస్టల్ చీఫ్ వార్డెన్లతో సమావేశం నిర్వహించాలని కోర్సులు వారిగా హార్బల్ అవసరం ఉన్న ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి విద్యార్థుల సంఖ్యను గుర్తించాలన్నారు. తద్వారా హాస్టల్ వసతి కల్పిస్తూ పరీక్షల నిర్వహణకు తేదీలను సిద్ధం చేయాలన్నారు. కోర్సుల వారీగా పరీక్షల నిర్వహణ జరపాలని, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నాడు. పరీక్షల నిర్వహణ సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద థర్మల్ స్కానింగ్ స్వల్ప అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్స్ కు సూచించారు.

## ప్రజల హృదయాల్లో పదిలం

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. ఏయూలోని ఆయన విగ్రహానికి బుధవారం వీసీ పూలమాల వేసి నివాళి అర్పిం.. చారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఏయూలో బోధన నియామకాలు, బోధనేతర ఉద్యోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాటు పడుతున్నారన్నారు. ఏయూ జేఏసీ చైర్మన్ ఆచార్య జాలాది రవి, అధ్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్, మల్లేటి రాంబాబు, మాజీ రిజి స్ట్రార్ వి.కృష్ణమోహన్, బోర రమణా రెడ్డి, పాత్రుడు, యాసీన్ బాబా, వై.రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాన గంధర్వుని గానం అజరామరం





**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** గానగంధర్వుడు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం మృతి బాధాకరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆయన గానంతో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలచి ఉంటారన్నారు. విభిన్న భాషల్లో వేలాది గేయాలను ఆలపించి దేశ వ్యాప్తంగా ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. బాలసుబ్రహ్మణ్యం మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని వీసీ ప్రసాద రెడ్డి వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం బాలసుబ్రహ్మణ్యంకు కళాప్రపూర్ణ (గౌరవ డాక్టరేట్) ను గతంలో అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి గుర్తుచేసుకున్నారు. 2009లో జరిగిన స్నాతకోత్సవంలో ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం కళాప్రపూర్ణను స్వీకరించారని మననం చేసుకున్నారు. ఇటువంటి మధుర గాయకుని మరణం తీరని లోటన్నారు.

# డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన గూగుల్ డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్లబ్‌ల సహాయంతో విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలన్నారు. తమ జ్ఞానాన్ని నిరంతరం విస్తృతం చేసుకోవడానికి కృషిచేయాలన్నారు. గూగుల్ లీడ్‌గా ఎంపికైన శ్రీ లాస్యను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. వర్సిటీ విద్యార్థులు మేధో పరంగా ప్రగతి సాధించడం వర్సిటీకి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వి.వల్లీ కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి శక్తిగా ఇంజనీర్లు నిలవాలి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** దేశానికి బలమైన శక్తిగా ఇంజనీర్లు నిలవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద ఇంజనీర్స్ డే ని పురస్కరించుకుని మోక్షగుండం విశ్వేస్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దార్శనికత, నిబద్ధత, దేశం పట్ల ప్రేమ విశ్వేస్వరయ్య నుంచి నేర్చుకోవాలన్నారు. దేశం గర్వించే స్థాయికి యువ ఇంజనీర్లు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి మహోన్నత వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా యువత తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్ర బాబు, చీఫ్ ఇంజనీర్ శంకర రావు, డీన్ ఆచార్య వజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల తేదీలు విడుదల

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు పీజీ పరీక్షల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జె.ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సైన్సు కోర్సులకు సెప్టెంబరు 28 నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఆర్ట్స్ విభాగంలో తొలిదశలో సెప్టెంబరు 28 నుంచి ఆర్ట్స్ విభాగంలో ఆంత్రపాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, ఫైన్ ఆర్ట్స్, హిందీ, సంస్కృతం, యోగా కోర్సులకు, రెండో దశలో అక్టోబరు 7వ తేదీ నుంచి కామర్స్-మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, చరిత్ర, ఆర్కియాలజీ, హెచ్ఆర్ఎం, జర్నలిజం, లైబ్రరీ సైన్స్, సంగీతం, ఫిలాసఫీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, పొలిటికల్ సైన్స్-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తెలుగు, థియేటర్ ఆర్ట్స్, వుమెన్ స్టడీస్, సోషియాలజీ, హెచ్ఆర్‌డి కోర్సులకు పరీక్షలు జరుగుతాయన్నారు. లా పరీక్షలు అక్టోబరు 7 నుంచి, బిఫార్మసీ పరీక్షలు 21 సెప్టెంబరు నుంచి , బిఇడి పరీక్షలు అక్టోబరు 8 నుంచి నిర్వహిస్తారు. పూర్తి వివరాలను ఏయూ వెబ్‌సైట్ నుంచి పొందాలని సూచించారు.

# విద్యార్థులు ప్రతిభతో సుసంపన్నం కావాలి


## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులు ప్రతిభతో సుసంపన్నం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏ.వినీల్ జడ్సన్, ఎన్.సాయి చరితలు సంయుక్తంగా నాసా ప్రశంసలు పొందారు. లాక్ డౌన్ సమయంలో వీరిరువురు నాసా నిర్వహించిన ఇంటర్నేషనల్ ఏస్ట్రోనామికల్ సెర్చ్ కొలాబిరేషన్‌లో ప్రతిభ చాటారు. వీరు ప్రాథమికంగా 10 ఏస్ట్రాయిడ్స్‌ను గుర్తించారు. స్పేస్ ఇండియా నిర్వహించిన ద ఆల్ ఇండియా ఆస్ట్రాయిడ్ క్యాంపయిన్‌లో వీరు పాల్గొన్నారు. వీరి ప్రతిభను సానా, ఐఏఎస్‌సిలు ప్రశంసించాయి. ఈ సంవత్సరం జూలై నుంచి ఆగష్టు మాసం వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయాన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. నూతన ఆవిష్కరణలు దిశగా యువత పనిచేయడం మంచి పరిణామమన్నారు. వీరికి తగిన మార్గదర్శకం అందించిన ఆచార్య పి.మల్లికార్జున రావును వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ కళాశాలలో త్వరలో స్పేస్ టెక్నాలజీ లాబరేటరీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని తాము అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయిలో స్పేస్ టెక్నాలజీపై పరిశోధలకు తాము సహకారం అందిస్తామన్నారు.

# హిందీ విభాగ విశ్రాంత ఆచార్యులు పి.ఆదేశ్వర రావు మృతి

## పరిశోధకులు, రచయిత ఆదేశ్వర రావు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగం విశ్రాంత ఆచార్యులు, రచయిత, పరిశోధకులు పి.ఆదేశ్వర రావు మృతిచెందారు. ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 1969లో ఏయూ లో లెక్చరర్‌గా చేరి 1972లో రీడర్‌గా, 1984లో ఆచార్యునిగా పదోన్నతి పొంది 1996లో పదవీ విరమణ చేశారు. ఆచార్య ఆదేశ్వర రావు విజిటింగ్ ప్రొఫెసర్‌గా బెల్జియంలోని యూనివర్సిటీ ఆఫ్ లూవిన్ గెంట్ విశ్వవిద్యాలయంలో 1989 నుంచి 1992 వరకు పనిచేసారు. ఏయూ నుంచి పదవీ విరమణ చేసిన తరువాత ఆచార్య ఆదేశ్వరరావు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలు అందించారు. ఆయన పర్యవేక్షణలో 19 మంది పిహెచ్‌డిలు స్వీకరించారు. ఆచార్య ఆదేశ్వర రావు రచయితగా 5 పుస్తకాలను రచించారు. మూడు పద్య రచనలు జరిపారు. అనేక జాతీయ అవార్డులను సైతం ఆదేశ్వర రావు అందుకున్నారు. హిందీ నుంచి ఆంగ్లలోనికి 25కి పైగా పుస్తకాలను అనువదించారు. సాహితీ రంగానికి ఆయన విశేష సేవలు అందించారు. ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమి అవార్డును, గంగా శరణ్ సింఘ్ పురస్కారాన్ని, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నుంచి రెండు సార్లు జాతీయ పురస్కారాన్ని ఆచార్య ఆదేశ్వర రావు పొందారు. మరెన్నో అవార్డులను ఆయన స్వీకరించా రు. కవిగా, రచయితగా, బహుగ్రంధ కర్తగా, అనువాదకునిగా, సాహితీ విశ్లేషకులుగా ఆచార్య ఆదేశ్వర రావు అంతర్జాతీయ ఖ్యాతిని గాంచారు.

**సంతాపం వ్యక్తం చేసిన ఆచార్య లక్ష్మీ ప్రసాద్..**

తనకు విశ్వవిద్యాలయంలో మార్గదర్శిగా నిలచి తన ఉన్నతికి కారణమైన ఆచార్య ఆదేశ్వర రావు మృతిపట్ల అధికార భాషా సంఘం అద్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తనకు ప్రేరణ గురువు అయిన ఆచార్య ఆదేశ్వర రావు మృతి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# దేశానికి గర్వకారణం ఆచార్య సి.ఆర్ రావు

## 100వ జన్మదిన వేడుకలు నిర్వహణ

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆచార్య సి.ఆర్ రావు 100వ జన్మదిన వేడుకలు గురువారం ఏయూ గణిత, అనువర్తిత గణిత, సాంఖ్యాక శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వ హించాయి. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు కేక్‌కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆచార్య సి.ఆర్ రావు దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్నారు. ఆయన ఆంధ్రవిశ్వ విద్యాలయం నుంచి ఎం.ఏ గణితం చదివారన్నారు. స్టాటస్టిక్స్ విభాగంలో ప్రపంచ వ్యాప్తగా ఆయన ఖ్యాతి గాంచారన్నారు. 100వ పుట్టినరోజు జరుపుకుంటున్న ఆచార్య సి.ఆర్ రావుతో ఏయూకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఏయూ నుంచి గౌరవ డాక్టరేట్‌ను, 2001లో భారత ప్రభుత్వం నుంచి పద్మవిభూషన్ పురస్కారాన్ని, 2002 యుఎస్ నేసనల్ సైన్స్ మెడల్‌ను అందుకున్నారన్నారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్ర బాబు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖాత్య సాంఖ్యాంక శాస్త్ర నిపుణుడు, పద్మవిభూషన్ సి.ఆర్ రావు తమ విభాగం పూర్వవిద్యార్థి కావడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. నేటికీ ఆయన ఎంతో ఉత్సాహంగా పరిశోధనలు నిర్వహిస్తూ శాస్త్ర విజ్ఞాన వికాసానికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగాధిపతి ఆచార్య నానాజి రావు, సాంఖ్యాక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.ముని స్వామి, అప్లయిడ్‌మేథమేటిక్స్ విభాగాధిపతి ఆచార్య పి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ మేథమేటిక్స్ విభాగాధిపతి ఆచార్య సి.హెచ్ ఎస్ సుందర్ రాజ్, ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.



# అట్టడుగు వర్గాలను అభివృద్ధిలో మిళితం చేయాలి

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** సమాజంలో అట్టడుగు వర్గాలను అభివృద్ధిలో మిళితం చేయడం వలన సమ్మిళిత ప్రగతి సాధ్యపడు తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్యూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ(సిఎస్ఎస్ఇఐపి) నిర్వహించిన 'సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇన్ ఇండియా– రోడ్ మ్యాప్ ఫర్ సోషల్ ఇంక్లూజన్' వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను పూర్తిస్థాయిలో క్షేత్ర స్థాయిలో అమలు చేయడం ద్వారా సామాజిక వేర్పాటును రూపుమాపడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా పేదలు, అట్టడుగు వర్గాలు జీవనంలో మెరుగైన అభివృద్ధి సాకారం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ దిశగా ముందడుగు వేస్తోందన్నారు. దీనిలో భాగంగా పేదలకు ఉపయుక్తంగా జగనన్న అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను ఏర్పాటు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.

సామాజిక వేర్పాటు ప్రజల హక్కులను దూరం చేస్తోందదని జెఎన్‌యూ డిల్లీ ఆచార్యులు వై.చిన్నారావు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి వేర్పాటులు, అణచివేతలు ఉన్నాయన్నారు. వీరిని సమాజంలో భాగం చేయడం ఎంతో ప్రధానమన్నారు. ఏయూ ఆంత్రపాలజీ విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆదివాసీలు నేటికీ ప్రధాన జీవన స్రవంతికి దూరంగా జీవనం సాగిస్తున్నారన్నారు. కులాల వారీగా జనాభా గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. సదస్సులో 90 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.







# కోవిడ్‌పై అవగాహన కల్పనలో ఎన్ఎస్ఎస్ భాగం కావాలి

- అవగాహనతో కోవిడ్‌ను అరికట్టాలి
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** కోవిడ్‌పై అవగాహన కల్పించడంలో జాతీయ సేవ పథకం వలంటీర్లు భాగం కావా లని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాల యంలో యూనిసెఫ్(హైదరా బాద్) మంజూరు చేసిన నూతన ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ అవగాహనతో కోవిడ్‌ను అరికట్టాలని సూచించారు. యూనిసెఫ్ ప్రాజెక్టులో భాగంగా నగరం లోని వివిధ వర్గాల ప్రజలకు కోవిడ్‌పై విస్తృత అవగాహన కల్పించనున్నారు. కళాశాలలతో సమన్వయం చేస్తూ సమాజంలో అన్ని వర్గాలను భాగం చేయాలని వీసీ సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వలంటీర్లకు వీసీ ప్రసాద రెడ్డి హైజీన్ కిట్లను పంపిణీ చేశారు. వర్సిటీ పరీక్షల కేంద్రాలవద్ద



సైతం కోవిడ్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని వీసీ సూచించారు. జాతీయ సేవాపథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ నగరంలో 5 కళాశాలలకు చెందిన 120 వలంటీర్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ఇటిఐ సమన్వ యకర్త డాక్టర్ పి.రామచంద్రరావు, ప్రోగ్రాం అధికారులు పి.రోజ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో పనిచేయడం పెద్ద వరం

## నా కుటుంబం చాలా పెద్దది-విద్యార్థులే నా కుటుంబం : ఆచార్య పి.బాబి వర్ధన్







**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో పనిచేయడం పెద్ద వరమని ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య పి.బాబి వర్ధన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ ఆత్మీయ సత్కార సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబం చాలా పెద్దదని, నా వద్ద చదువుకున్న ప్రతీ విద్యార్థి తన కుటుంబంలో భాగమేనన్నారు. అక్షరాన్ని నమ్ముకుని తాను జీవించారన్నారు. అక్షరాన్ని గౌరవిస్తానన్నారు. ఏయూ జర్నలిజం విభాగంలో ఆరంభ అధ్యాపకునిగా తాను చేరడం తన అదృష్ట మన్నారు. తనకు స్నేహితులే ఆత్మబంధువుల న్నారు. కష్టించడానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. శ్రీశ్రీ, ఆత్రేయ, జాలాది వంటి వారితో పరిచయాలు గుర్తుచేసుకున్నారు. ధైర్యంగా, స్థిరంగా తన భావాలను చెప్పడం చిన్నతనం నుంచి తనకు అలవాటన్నారు. కవితలు, సినీ గీతాలు, రచనలు చేసిన సందర్భాలను వివరించారు. క్రమశిక్షణతో పెరిగిన జీవనం, చదవుకునే సమయంలో ఎదురైన సందర్భాలు గుర్తుచేసుకున్నారు. విభాగాచార్యులు డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ పదవీ విరమణ జీవితం ప్రశాంతంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆచార్య బాబి వర్ధన్‌తో తనకు 36 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. విద్యార్థులుగా, సహెూద్యోగులుగా ఈ అనుబంధం కొనసాగిందన్నారు. పుస్తకాలే తమకు నిజమైన సంపదగా నిలచాయన్నారు. కార్యక్రమంలో ఆచార్య చల్లా రామక్రిష్ణ ప్రసంగించారు. కార్యక్రమానికి సమన్వ యకర్తగా డాక్టర్ జి.కె.డి ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రామచందర్, డాక్టర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు. విభాగ విద్యార్థులు, పరిశోధకులు, పాత్రికేయులు హాజరై ఆచార్య బాబి వర్ధన్ దంపతులను సత్కరించారు.

# సిఇఎస్‌సిసి సంచాలకులుగా ఆచార్య బాల ప్రసాద్

**అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నెలకొల్పిన సెంటర్ ఫర్ ఇన్విరాన్‌మెంట్, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ (సిఇఎస్‌సిసి) కేంద్రం సంచాలకునిగా ఏయూ సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు ఎస్.బాల ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పరంగా పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై విస్తృత పరిశోధనలు జరిపే దిశగా ఈ కేంద్రం పనిచేయాలని సూచించారు. వర్తమాన సమాజం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లు, ప్రపంచ వ్యాప్తగా జరుగుతున్న పర్యావరణ మార్పులు, సమస్య లపై పరిశోధనలు జరిపి తగిన పరిష్కారాలు చూపే దిశగా కేంద్రం పనిచేయాలన్నారు.

## అక్టోబరు 5 వరకు దరఖాస్తు గడువు పెంపు

**ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష (ఏపిసెట్) పరీక్షను డిసెంబరు 20వ తేదీన నిర్వహించనున్నట్లు మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రూ వెయ్యి అపరాధ రుసుముతో అక్టోబరు 12 వరకు, రూ 2 వేలు అపరాధ రుసుముతో అక్టోబరు 21వ తేదీ వరకు, రూ 5 వేలు అపరాధ రుసుముతో నవంబరు 11వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. డిసెంబరు 12వ తేదీ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. పూర్తి సమాచారం ఏపిసెట్ వెబ్‌సైట్ ఙఙఙ.ఖజూంవ్.అవ్.ఱఅ నుంచి పొందవచ్చునన్నారు. విద్యార్థులు సత్వరం దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 28 నుంచి డిగ్రీ చివరి సెమిష్టర్ పరీక్షలు

**యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ చివరి సెమిష్టర్ పరీక్షలను సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 9వ తేదీ వరకు నిర్వహిస్తామని యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం బిఎస్సీ కోర్సుకు, మద్యాహ్నం నుంచి బిఏ, బికాం కోర్సులకు పరీక్షలు జరుగుతా యన్నారు. విశాఖపట్నం, విజయ నగరం జిల్లాలలోని ఏయూ పరిధిలో డిగ్రీ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. పూర్తి సమాచారం ఏయూ వెబ్‌సైట్ నుంచి పొందాలన్నారు. ఈ నెల 21వ తేదీన ఏయూ అనుబంధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో పరీక్షల నిర్వహణపై వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెబినార్ నిర్వహిస్తారన్నారు.

## ఆన్‌లైన్ శిక్షణ తరగతుల పోస్టర్ విడుదల

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :**ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహణలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆన్‌లైన్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఇన్ రిసెలియంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అంశంపై ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఐఐటి మద్రాసు ఆచార్యులు సి.వి.ఆర్ మూర్తి, ఐఐఎస్‌సి బెంగళూరు ఆచార్యులు ప్రదీప్ మంజుదార్, ఎస్ఇఆర్‌సి చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ పి.హరి క్రిష్ణ, ఆచార్య కె.శ్రీనివాస రావు, ఐఐటి ఇండోర్ నుంచి డాక్టర్ నీలిమ సత్యం, ఐఐఎస్‌సి నుంచి ఆచార్య జి.ఎల్ శివకుమార్ బాబులు ప్రత్యేక ప్రసంగాలు అందిస్తారు. సదస్సు కన్వీనర్‌గా ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. సదస్సుకు 550 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆచార్య సత్యనారాయణ తెలిపారు.

## ఏయూ పీజీ పరీక్షలు ప్రారంభం

**పటిష్టంగా పరీక్షల నిర్వహణ**

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రెక్టార్, రిజిస్ట్రార్‌లు**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ చివరి సెమిష్టర్ పరీక్షలు సోమ వారం ప్రారంభమయ్యాయి. పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహిస్తున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భౌతిక దూరం పాటిస్టూ పరీక్షల నిర్వహణ జరుపుతున్నారు. ఉదయం జరిగిన పరీక్షలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబులు పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

# డిగ్రీ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

**- ఆన్‌లైన్ తరగతులు పటిష్టంగా నిర్వహించండి - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిగ్రీ చివరి సెమిష్టర్ పరీక్షలను సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 9వ తేదీ వరకు నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం పాలక మండలి సమావేశ మందిరం నుంచి ఆన్‌లైన్‌లో ఏయూ అనుబంధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. విద్యార్థుల వెంట పారదర్శకంగా ఉండే మంచి నీళ్ల



సీసాను అనుమతించాలని సూచించారు. అనారోగ్య లక్షణాలతో ఉన్న విద్యార్థులకు వేరుగా పరీక్షల నిర్వహణకు వీలుగా పరీక్ష కేంద్రాలలో ప్రత్యేక గదులను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్స్‌కు పలు సూచనలు చేశారు.

**ఆన్‌లైన్ తరగతులు పటిష్టంగా నిర్వహించాలి...:** వర్సిటీ పరిధిలో డిగ్రీ మూడవ, ఐదవ సెమిష్టర్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులను పటిష్టంగా నిర్వహించా లని సూచించా రు. కళాశాలల యాజమాన్యాలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత సిలబస్‌కు అనుగుణంగా తరగతుల నిర్వహణ జరగాలన్నారు. కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మాకర్, ఆర్.శివ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, జె.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎడ్‌సెట్‌కు 66.18 శాతం హాజరు

### సెట్‌కోడ్ రిలీజ్ చేసిన వీసీ ప్రసాద రెడ్డి, కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రాష్ట్ర వ్యాప్తంగా బిఈడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్ 2020 ప్రవేశ పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం సెట్ కోడ్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 నగరాలలో ఏర్పాటు చేసిన 50 పరీక్ష కేంద్రాలలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 15,658 మంది దరఖాస్తు చేయగా 10,363మంది హాజరవగా 5296 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షకు హాజరైనవారి శాతం 66.18 గా నమోదయింది. పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్ తెలిపారు. ఉదయం నిర్వహించిన సెట్ కోడ్ ఎంపికలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్‌సెట్ పరీక్షకు సర్వం సిద్ధం

**హాజరు కానున్న 15,658 మంది విద్యార్థులు**

**-17 నగరాలలో 50పరీక్ష కేంద్రాలు**

**కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రాష్ట్ర వ్యాప్తంగా బిఇడి కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ 2020 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కన్వీనర్ ఆచార్య ఆర్.శివ ప్రసాద్ తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం సెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆచార్య ఆర్.శివ ప్రసాద్ మాట్లాడుతూ పరీక్షకు 15658 మంది విద్యార్థులు దరఖాస్తు చేసారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 నగరాలలో 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9.00 గంటల నుంచి పరీక్ష కేంద్రాల లోనికి విద్యార్థులను అనుమతిస్తామన్నారు. విద్యార్థులు తమవెంట హాల్‌టికెట్, గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుంది. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్ ధరించి, శానిటైజర్ ఉపయోగించాలన్నారు.ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షకు అనుమతించేది లేదని స్పష్టంచేశారు.

**విభాగాల వారీగా...:** ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు మేథమేటిక్స్ మెథడాలజీలో 4658, ఫిజికల్ సైన్స్‌లో 2035, సోషల్ సైన్స్‌లో 4779, బయలాజికల్ సైన్స్‌లో 3321, ఇంగ్లీషు మెథడాలజీలో 865 మంది దరఖాస్తు చేసారన్నారు. ఉర్దూ మీడియంలో 97 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

**పరీక్ష కేంద్రాలు...:** రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, భీమవరం, చిత్తూరు, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నంధ్యాల, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ,విశాఖపట్నం, విజయనగరం నగరాలలో 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# 28 నుంచి ఏపిపీజీఇసెట్ పరీక్షలు

**నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**

**హాజరవుతున్న 28,726 మంది విద్యార్థులు**

**కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మశీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిపీజీఇసెట్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తెలిపారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 28,726 మంది దరఖాస్తు చేసారన్నారు. పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరన్నారు.

**ఏపి, హైదరాబాదుల్లో 42 పరీక్ష కేంద్రాలు....**

రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, భీమవరం, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రంలో



40 పరీక్ష కేంద్రాలతో పాటు హైదరాబాదులో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ వెంట హాల్‌టికెట్, గుర్తిపు కార్డును తీసుకురావాలన్నారు. మాస్క్ ధరించడం, శానిటైజర్ ను వినియోగించడం తప్పనిసరి అన్నారు. పరీక్షల కేంద్రాలకు గంటన్నర ముందుగా విద్యార్థులు చేరుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థికి శరీర ఉష్ణోగ్రత పరిశీలించి పరీక్షకు అనుమతిస్తారన్నారు. అనారోగ్య లక్షణాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించేది లేదన్నారు. కోవిడ్ నియమావళిని అనుసరిస్తూ ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించడం జరుగుతోందన్నారు.

**28 నుంచి పరీక్షలు...**

పరీక్షలు ఉదయం, మద్యాహ్నం నిర్వహిస్తామన్నారు. 28న ఉదయం జియో ఇంజనీరింగ్-జియో ఇన్ఫర్మేటిక్స్, మద్యాహ్నం కంప్యూటర్ సైన్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 29న ఉదయం సివిల్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్, బయో టెక్నాలజీ, మద్యాహ్నం నుంచి మెకానికల్, ఎలక్ట్రికల్, ఫుడ్ టెక్నాలజీ, 30వ తేదీన ఉదయం ఇనుస్ట్రుమెంటేషన్, మెటలర్జీ, కెమికల్ , మద్యాహ్నం నానో టెక్నాలజీ, ఫార్మశీ కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

**28,726 మంది దరఖాస్తు...**

బయోటెక్నాలజీకి 164, సివిల్‌కు 4858, కెమికల్‌కు 192, కంప్యూటర్ సైన్స్‌కు 4084, ఎలక్ట్రానిక్స్‌కు 4736, ఎలక్ట్రికల్‌కు 3486, ఇనుస్ట్రుమెంటేషన్‌కు 99, ఫుడ్ టెక్నాలజీకి 143, జియో ఇంజనీరింగ్‌కు 72, మెకానికల్‌కు 4570, మెటలర్జీకి 46, నానో టెక్నాలజీకి 69, ఫార్మశీకి అత్యధికంగా 6349 మంది దరఖాస్తు చేసారన్నారు.

## నిరంతర జ్ఞానసముపార్జనతో మెరుగైన బోధన సాధ్యపడుతుంది

### వీసీ ఆచార్య పివిజడి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** నిరంతర జ్ఞాన సముపార్జనతో మెరుగైన బోధన పటిమ సాధించడం వీలవుతుం దని ఏయూ వీసీ ఆచార్య పి వి జి. డి ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, జేఎన్టీయూకె యుసిఇవి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టర్ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అధ్యాపకులు నిరంతరం నూతన జ్ఞానాన్ని, ఆవిష్కరణను తెలుసోకోవాల న్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆచార్యుల ప్రగతికి దోహదకారిగా నిలుస్తాయ న్నారు. ఎపిపి కార్యక్రమ సమన్వయకర్త ఏయూ ఐక్యూఏసి క ఓఆర్డినేటర్ ఆచార్య డి. లలిత భాస్కరి మాట్లాడుతూ డేటా సైన్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ఎసిటిఇఎం అంశంపై ఎఫిడిపి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 7 నుంచి 21వ తేదీ వరకు ఎపిపి కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోస్టర్ ఆవిష్క రణల కార్యక్రమంలో జెఎన్టియూసి ఐటి విభాగాధిపతి, కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య జి.జయసుమ, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422